ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఆధునిక యుద్ధ తంత్రాలు సైబర్ సెక్యూరిటీ, అంతరిక్ష సాంకేతికత, బయోటెక్నాలజీ రంగాలకు విస్తరించినందున వేగంగా నిర్ణయాలు తీసుకునే యంత్రాంగం అవసరమని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ అన్నారు.

2. ప్రభుత్వ పాలనా విధానంలో , పని సంస్కృతిలో - కేంద్ర ప్రభుత్వం 'అధికారాన్ని సాధికారతకు' ప్రతీకగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

3. ఉగ్రవాదం, సరిహద్దులు దాటి జరిగే నేరాలు , సైబర్ ముప్పులను అణచివేయడంలో సభ్య దేశాల ఉమ్మడి సంకల్పాన్ని బిమ్స్ టెక్ ప్రతిబింబిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.

4. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబరిచిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఐదోసారి 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డును సొంతం చేసుకున్నారు.

**PREZ-DEFENCE MEMBERS**

రాష్ట్రపతి భవన్‌లో జాతీయ రక్షణ కళాశాల 66వ కోర్సు సిబ్బంది, కోర్సు సభ్యులు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... భద్రత, సాంకేతిక రంగాల్లో మారుతున్న పరిస్థితులు సరికొత్త, సంక్లిష్టమైన సవాళ్లను విసురుతున్నాయని, ఇవి మరింత మెరుగైన సన్నద్ధతను కోరుతున్నాయని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రాలు సైబర్ సెక్యూరిటీ, అంతరిక్ష సాంకేతికత, బయోటెక్నాలజీ రంగాలకు విస్తరించినందున వేగంగా నిర్ణయాలు తీసుకునే యంత్రాంగం అవసరమని పేర్కొన్నారు. జాతీయ భద్రత కేవలం సైనిక సామర్థ్యాలకే

పరిమితం కాదని, ఆవిష్కరణలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చేందుకు శాస్త్రీయ సంస్థలు, సాయుధ బలగాల మధ్య సన్నిహిత సహకారం ఉండాలని సూచించారు. కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతున్నప్పటికీ నిర్ణయాధికారాన్ని పూర్తిగా సాంకేతికతకు వదిలిపేయలేమని, సమతుల్య విధానం అవసరమని స్పష్టం చేశారు.

NSD

**REV-PM---ECONOMY-FORUM.rtf**

ప్రభుత్వ పాలనా విధానంలో, పని సంస్కృతిలో - కేంద్ర ప్రభుత్వం 'అధికారాన్ని సాధికారతకు' ప్రతీకగా మార్చిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ ... భారతదేశ పురోగతి - సమిష్టి వృద్ధి, భాగస్వామ్య అవకాశాలలో వేళ్లూనుకుందని తెలిపారు. కేవలం ముందుకు సాగే సామర్థ్యమే కాకుండా ఇతరులను సాధికారత వైపు నడిపించే శక్తియే అసలైన అధికారమని చెప్పారు. డిజిటల్ శక్తి ఈ పరివర్తనకు ప్రధాన చోదక శక్తులలో ఒకటిగా ఉద్భవించిందని, ఈ దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోందని మోదీ పేర్కొన్నారు. డిజిటల్ శక్తి భారతదేశానికి మరింత విశాలమైన అవకాశాలను తెరిచిందని స్పష్టం చేశారు.

**S/B-PM ON INNOVATION**

భారతదేశ సామర్థ్యాలు ఇతర దేశాలకు కూడా కొత్త అవకాశాలు లభించేలా చూడడమే ప్రభుత్వ నిరంతర ప్రయత్నమని ప్రధాని తెలిపారు. గత దశాబ్దంలో భారతదేశం ఇరవై ఐదు కోట్ల మందిని పేదరికం నుండి పైకి తీసుకువచ్చిందని మోదీ ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తు చేశారు.

**NSD**

**FCRA-JPC**

ఫారిన్ కంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) సవరణ బిల్లు , 2026 కి సంబంధించి లోక్‌సభ ఎంపీ సంజయ్ జైస్వాల్ అధ్యక్షతన ఏర్పడిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జైశ్వాల్ ... ఈ ప్రతిపాదిత చట్టంలోని ప్రధాన నిబంధనలు యూపీఏ ప్రభుత్వం 2010లో తెచ్చిన **FCRA** చట్టంలోని వాటిలాగే ఉన్నాయని తెలిపారు. సైబార్-మలబార్ చర్చి, రామకృష్ణ మఠం, ఇస్కాన్ తదితర సంస్థల ప్రతినిధుల అభిప్రాయాలను కమిటీ విన్న తర్వాత ఈ విషయాలు వెల్లడించారు. 2010 నాటి చట్టం ప్రకారం

నిబంధనల ఉల్లంఘన జరిగితే ఎన్జీవోల ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారం కేంద్ర హోంశాఖ కార్యదర్శికి, సంబంధిత రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఉండేదని, అయితే ప్రస్తుత సవరణ బిల్లులో ఆ అధికారాన్ని ఒక నిర్దిష్ట అధికార యంత్రాంగానికి అప్పగించారని తెలిపారు.

NSD

**REV DAY BIMSTEC HOME MINISTER**

బిమ్‌స్ టెక్ మొట్టమొదటి హోంమంత్రుల సమావేశం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఉగ్రవాదం , సరిహద్దులు దాటి జరిగే నేరాలు, సైబర్ ముప్పులను అణచివేయడంలో సభ్య దేశాల ఉమ్మడి సంకల్పాన్ని ఈ సమావేశం ప్రతిబింబిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ప్రాంతీయ సమైక్యత , ఆర్థిక సహకారానికి బిమ్‌స్ టెక్ ఒక ముఖ్యమైన వేదికగా ఉద్భవించిందని చెప్పారు. ఉగ్రవాదంపై భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని అనుసరిస్తోందని , పొరుగు దేశాలకు వ్యతిరేకంగా ఏ ఒక్క ఉగ్రవాద నెట్‌వర్క్ కు చోటు దక్కకుండా చూసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు.

**BYTE - AMIT SHAH**

బంగాళాఖాతం పరిసర ప్రాంతాల దేశాల మధ్య ఆర్థిక , సాంకేతిక సహకారాన్ని పెంపొందించడానికి 1997లో ఏర్పాటైన బిమ్‌స్ టెక్‌లో భారత్‌తో పాటు మరో ఆరు దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి.

**NSD**

**INDIA-CANADA**

భారత్, కెనడా దేశాల మధ్య సంబంధాలు ప్రస్తుతం చాలా బాగున్నాయని, గతంలో ఎన్నడూ లేనంత బలమైన దౌత్య బంధం ఇరు దేశాల మధ్య కొనసాగుతోందని భారత్ లోని కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నే మధ్య ఉన్న పరస్పర అవగాహన అద్భుతమని ఆయన అభివర్ణించారు. కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ న్యూఢిల్లీ పర్యటనకు రానున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల నాయకుల మధ్య ఇటీవల జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలు,

విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అనితా ఆనంద్ భేటీలను ఆయన ప్రస్తావించారు. అలాగే కెనడా వాణిజ్య మంత్రి మనిందర్ సిద్ధు త్వరలో భారత్‌లో పర్యటించనున్నట్లు తెలియజేశారు.

NSD

**AYUSH MINISTRY- GUIDELINES**

ఆయుర్వేద, సిద్ధ, యునానీ, హోమియోపతి, యోగతో సహ్ చర్మ సంబంధిత వ్యాధుల నిర్వహణపై ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రామాణిక చికిత్స మార్గదర్శకాలను జారీ చేసింది. ఆరోగ్య సేవల డైరెక్టరేట్ జనరల్, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన ఆయుష్ ఈ పత్రాన్ని రూపొందించింది. వివిధ ఆయుష్ వైద్య విధానాలలో క్లినికల్ కేర్ విషయంలో మరింత ఏకరూపత, నాణ్యతా ప్రమాణాలు, ఆధారపూర్వక అభ్యాసాన్ని తీసుకురావడమే ఈ మార్గదర్శకాల ముఖ్య ఉద్దేశం. ఆయుష్ విధానాలను జాతీయ ఆరోగ్య సంరక్షణతో అనుసంధానించడంలో ఈ మార్గదర్శకాలు ఎంతగానో తోడ్పడతాయని ఆయుష్ మంత్రి ప్రతాప్ రావ్ జాధవ్ పేర్కొన్నారు. ప్రామాణికమైన వైద్య విధానాలను ప్రోత్సహించడం ద్వారా రోగుల సంరక్షణ మెరుగుపడుతుందని, ప్రజారోగ్యంలో ఆయుష్ పాత్ర మరింత బలపడుతుందని ఆయన అన్నారు.

NSD

**KIREN RIJIJU**

వికసిత్ భారత్ ఆవిష్కరణకు ఆరోగ్యకరమైన , సాధికారత కలిగిన, మత్తుపదార్థాలకు దూరంగా ఉండే యువత ఎంతో అవసరమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. న్యూఢిల్లీలో 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ ' పేరుతో నిర్వహించిన యువ సంవాద్ కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. మాదకద్రవ్యాల బారిన పడే ఏ సమాజమైనా మొత్తం తరాన్నే నష్టపోతుందని రిజిజు ఆందోళన వ్యక్తం చేశారు. న షా ముక్త్ భారత్ సాధనలో అవగాహన కల్పించడం, నివారణ చర్యలు తీసుకోవడం , అందరూ కలిసికట్టుగా కృషి చేయడం అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు.

NSD

**REV. ICC- PLAYER OF MONTH**

క్రికెట్ రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన భారత ఆటగాళ్లకు అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి అరుదైన గౌరవం దక్కింది. 2026 సెప్టెంబర్ నెలకు సంబంధించి 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డులను ఇరు జట్లకు చెందిన క్రీడాకారులు సొంతం చేసుకున్నారు. మహిళల విభాగంలో ఆసియా కప్, ఆసియా క్రీడలలో భారత జట్టు విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఓపెనర్ షఫాలీ వర్మ ఈ అవార్డును గెలుచుకున్నారు. షఫాలీకి ఈ పురస్కారం దక్కడం ఇది రెండోసారి. పురుషుల విభాగంలో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అసాధారణ ప్రదర్శన కనబరిచిన భారత జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రికార్డు స్థాయిలో ఐదోసారి ఈ అవార్డును సొంతం చేసుకున్నారు.

NSD

**SANJIO EP-I 13-10-2026**

**PREZ-DEFENCE MEMBERS**

The faculty and course members of the 66th National Defence College Course called on President Droupadi Murmu at Rashtrapati Bhavan today. Speaking on the occasion, the President said that the security and technological landscapes are changing rapidly, bringing new and complex challenges. President Murmu noted that these developments call for greater preparedness, strategic foresight and the ability to adapt to changing circumstances. She added that the fast decision-making mechanism is also becoming more important because the techniques of modern warfare have expanded into cyber security, space technology, and biotechnology apart from the traditional domains. The President stressed that today national security extends beyond military capabilities and said that it requires close cooperation between scientific institutions and the armed forces to translate innovation into practical solutions. Further, President Murmu said that recent conflicts have highlighted the importance of cost-effective technologies that complement advanced defence systems and make the best use of available resources. She also underlined the importance of government initiatives such as the Research, Development and Innovation Scheme, for strengthening the link between innovation and national security. The President said that the use of Artificial Intelligence in various domains of science, national security and economic activities is increasing. She said that decision making cannot be outsourced exclusively to this technology and emphasised the need for a balanced approach.

Further, President Murmu underlined that economic resilience is an integral part of the national security framework. She said that the Indian economy has demonstrated its capabilities to absorb disruptions created by external factors. The President highlighted that India has accomplished this without compromising the strategic freedom of action.

**<<<>>> PRIYA/ 1559**

**SANJIO EP-I 13.10.2026**

**ECONOMY FORUM**

Prime Minister Narendra Modi has said that the Centre has embodied the principle of Power to Empower in its governance approach and work culture. Speaking at the Bloomberg New Economy Forum in New Delhi, Mr Modi said that India's progress is rooted in collective growth and shared opportunities. He said, the power is not just ability to move ahead but it is also the ability to empower others. He said that in the present era, digital power has emerged as one of the key drivers of this transformation and playing a significant role in advancing this vision. Mr Modi stated that digital power has opened up greater opportunities for India.

**[S/B-PM ON INNOVATION]**

The Prime Minister said government's constant endeavour is to ensure that India's capabilities open new doors of opportunity for other countries as well. Mr Modi highlighted that India had lifted twenty-five crore people out of poverty over the past decade.

**[S/B-PM MODI-25 CRORE]**

**<><><>**

**FCRA-JPC**

Lok Sabha MP Sanjay Jaiswal, who heads the Joint Parliamentary Committee examining the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, has said that major provisions of the proposed legislation are similar to those in the FCRA law enacted by the UPA government in 2010. He was speaking after the committee heard views from representatives of the Syro-Malabar Church, Ramakrishna Math, ISKCON and other groups on Tuesday. Mr Jaiswal said the 2010 law empowered the Union Home Secretary and the concerned state’s Principal Secretary to take over the assets of NGOs in cases of irregularities. The proposed bill provides for a designated authority to exercise this power. He said the committee would discuss the views received before taking decisions collectively. The bill was introduced in the Lok Sabha on March 25 and referred to the joint

parliamentary committee on August 12. Opposition parties have alleged that its provisions could restrict foreign funding for Christian NGOs and minority-run social welfare and educational institutions. The government has rejected the allegations, maintaining that the legislation is religion-neutral and aims to improve transparency and ensure proper utilisation of foreign contributions.

**<><><>PUNEET/PTI/1716**

**SANJIO EP-I 13.10.2026**

**AYUSH MINISTRY- GUIDELINES**

Ayush Ministry has issued standard treatment guidelines on Management of Dermatological Disorders for Ayurveda, Siddha, Unani and Homoeopathy, with the inclusion of Yoga. The document has been prepared by the Ayush Vertical of the Directorate General of Health Services and Ministry of Health and Family Welfare. The Ministry said that the document is intended to bring more uniformity, quality assurance and evidence-informed practice to clinical care across the Ayush systems. Ayush Minister Prataprao Jadhav underlined that these guidelines will deepen the integration of Ayush systems with the national healthcare framework. He said that by promoting standardised and evidence-informed clinical practice, the guiidelines will contribute to improving patient care and strengthening the role of Ayush systems in public health.

**<<<>>> SHIVANG/ PRIYA/ 1713**

**SANJIO EP-I 13.10.2026**

**INDIA - CHINA**

India today reiterated that Ladakh is an integral and inalienable part of India and no amount of denial by the Chinese side can change this established fact. In response to media queries regarding recent comments made by the Chinese side on Ladakh, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said the press release by Home Affairs Ministry is self-explanatory. The announcement mentions that the twenty-eight places located in the union territory of Ladakh have been identified with standard place and feature names on the official map of Survey of India. This has been done in consultation with Ladakh and local stakeholders. Mr Jaiswal said identifying these places formally on the Survey of India map of Ladakh is aimed at facilitating their accurate recognition and better awareness among the public at large.

**<><>Suparna/1702**